Regd. No. H. 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 20-2-70

ఫిల్టరు పాయింట్లు
బోరువెల్సు
పైపులకు స్టాండుపైపు, డ్రిల్లింగు పైపు
కెల్లుకోయింగు వగైరా వర్కుషాపు
పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోను: 459.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 8

శివరాత్రికి శ్రీశైలయాత్ర
బ్రహ్మంగారిమఠం, హైదరాబాద్
భద్రాచలంతో భోజనంతోసహా
రూ. 45 లు. 4 రోజులు
యాత్ర 4-3-70 తేది నుండి
అన్నపూర్ణ & జగద్గురు
శంకర యాత్రాసంస్థ
497 కస్తూరిదేవి నగర్,
పొగతోట — నెల్లూరు.

# రాజ్యసభ ఎన్నికలు

## ఆరుస్థానాల్లో సగంమాత్రం అధికార పక్షం సంపాదించుకోగలవచ్చు

## సంజీవయ్య ఎన్నిక సందేహాస్పదమా?

### పాతవారిలో ఒక్క ఆదినారాయణరెడ్డికి మాత్రం బ్రహ్మానందరెడ్డిగారి సమ్మతి పూర్తిగా వుండవచ్చు!

కాంగ్రెస్‌పార్టీలో వచ్చిన చీలికల మూలంగా ఈ మార్చిఆఖరికి ఖాళీకానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు మళ్లీ ఎన్నిక జరిగినప్పుడు, కాంగ్రెస్ బలం తగ్గిపో వచ్చును.

ఈ ఖాళీకానున్న స్థానాలనుండి ప్రస్తుతం ఈక్రిందివారు సభ్యులు: ఆదినారాయణరెడ్డి, దామోదరం సంజీవయ్య, నార్ల వెంకటేశ్వరరావు, సీతయుద్ధవీర్, మేరీ నాయుడు, బద్దం ఎల్లారెడ్డి. వీరిలో మొదటి ఐదుగురు కాంగ్రెస్ వాదులు; ఆరవవ్యక్తి కా. క. పార్టీ సభ్యుడు.

నార్లవారు ఇదివరకే కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారు. వీరికి మళ్లీ పోటీచేయాలన్న కోరిక లేదు. హైదరాబాదు స్వగృహంలో విశ్రాంతితీసుకుంటూ గ్రంథరచన చేయాలని ఆయనసంకల్పించినట్లు తెలుస్తున్నది. కాకపోయినా; ఆంధ్ర జ్యోతి వైఖరి మూలంగా బ్రహ్మానందరెడ్డి గారికీయనంటే పొత్తిగా ఇష్టముండదనడంలో సందేహంలేదుకనుక ఈయనకు మళ్లీ అధికారకాంగ్రెస్ టికెటు లభించడం కల్ల.

సంజీవయ్యగారి ఎన్నిక సందేహాస్పదమంటే అతిశయోక్తి కాదు. ఈయనకే గనుక మళ్లీ టికెట్టుయిచ్చినట్లయితే ఆయన విజయావకాశాలు చాలాతక్కువనీ; ఆయన విజయానికి బాధ్యత వహించలేననీ బ్రహ్మానందరెడ్డిగారు ఇదివరకే ప్రధానమంత్రికి స్పష్టంగా తెలియజేశారని వినికిడి. బ్రహ్మానందరెడ్డిగారిపట్ల సంజీవయ్యగారు ఇంత

**మా హైదరాబాదు విలేఖరి**

కాలం అవలంబిస్తూవచ్చిన వ్యతిరేక వైఖరి; చేస్తున్న ప్రచారంమూలంగా కాంగ్రెస్ పార్టీలో ఆయనపట్ల వ్యతిరేకత బాగా హెచ్చిపోయిందనికూడా ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారట. అంతే కాక సంజీవయ్యను బలపరచే పలువురు కాంగ్రెసు శాసనసభ్యులు తెలంగాణా ఐక్య సంఘటనలో చేరిపోయారు. ఈయన కేవలం బ్రహ్మానందరెడ్డిగారి దయాధర్మాల పైనే ఆధారపడి వుండవలసి వుంటుంది. ఇప్పుడాయన కేంద్రంలో మంత్రికూడా అయారుకనుక విజయావకాశాలు ఏమైన హెచ్చాయేమో చూడాలి.

శ్రీమతి సీతా యుద్ధవీర్ వి. బి. రాజు గారి అనుచర వర్గానికి చెందినవారు. ఈయన మూలంగానే ఆమె గత 18 సంవత్సరాలనుంచి రాజ్యసభ సభ్యురాలుగా ఉంటున్నారు. ఈసారి ఆమెకు ఉద్వాసన తప్పదు. మేరీనాయుడుగారికి స్వర్గీయ ఆనం సుబ్బారెడ్డిగారి మూలంగా క్రితంసారి టికెట్టు లభించింది. ఆయన ఇప్పుడు లేరుగనుక ఆమె భవిష్యత్తుకూడా అగమ్యగోచరంగానే వుంది.

ఆదినారాయణరెడ్డిగారు తిమ్మారెడ్డి గారికి సన్నిహితులు కనుక ఆయనకు మళ్ళీ టికెట్టు లభించవలసి వుంటుంది.

ఇప్పటి ఈ ఆరుగురు రాజ్యసభా సభ్యుల్లో ఒక ఆదినారాయణ రెడ్డిగారే నిశ్చితంగా బ్రహ్మానందరెడ్డిగారి పూర్తి సమ్మతితో తిరిగి పోటీచేయనున్నారు.

ఇప్పటి శాసనసభ బలాబలాలనుబట్టి చూస్తే, అధికారపక్షమూ, ప్రతిపక్షాల వారు చెరిసగంగా ఈ ఆరు స్థానాలను పంచుకుంటారని చెప్పవచ్చును.

పోటీచేస్తున్న అభ్యర్థికి 42 మొదటి వోట్లు రావలసివుంటుంది. తెలంగాణా ఐక్యసంఘటనకు 31 వోట్లు వున్నాయి. వీరేదోవిధంగా ఒక స్థానాన్ని సంపాదించుకో గలగడం ఖాయం. వామపక్షానికి చెందిన కమ్యూనిస్టు అభ్యర్థి పోకరు, మితవాద కమ్యూనిస్టుల మద్దతుతో పోటీ చేయవచ్చును. సిండికేటు కాంగ్రెస్‌వాదులు కాని స్వతంత్ర పార్టీవారుకాని ఒక స్థానాన్నయినా దక్కించుకొనగలరో లేదో చూడవలసి వుంటుంది. అధికార కాంగ్రెస్ బలం. పలుకుబడి నుపయోగించి ఈ స్థానాన్నికూడా తమకో, లేక తమకు అనుకూలంగానున్న అభ్యర్థికో దక్కేటట్లు చూసుకొనవచ్చును.

* * *

గురుమూర్తిగారి అస్తమయంతో బ్రహ్మానందరెడ్డిగారికి తెలంగాణాలో కుడిభుజం పడిపోయిందనే చెప్పాలి. తొమ్మిది సంవత్సరాలక్రితం ఈయన రాజకీయాలకు స్వస్తిచెప్పి వంశపారంపర్యంగా వస్తున్న వ్యాపారం చేసుకుందామనుకున్నారు. కాని అప్పటి కాంగ్రెస్ అధ్యక్షులైన నీలం సంజీవరెడ్డిగారు హైదరాబాదు వచ్చి, నేను మళ్ళీ ముఖ్యమంత్రి కాబోతున్నాను,



గాంధీజీ ధర్మపత్ని శ్రీమతి కస్తూరిబా ఆగాఖాన్ ప్యాలస్ నిర్బంధంలో దివంగతురాలై ఎల్లుండికి (22 తేది) పాతికేళ్లు దాటుతాయి.
ఆ పుణ్యమాతకు, ఆ వీరపత్నికి ఈ సందర్భంలో స్మృత్యంజలి ఘటిస్తున్నాం

నువ్వు తప్పకుండా నా మంత్రివర్గంలో వుంటావు, కాంగ్రెస్ టికెట్టుకోసం దరఖాస్తు పెడేయ్, నీకు సమ్మతం అని చెప్పారు. ఆయన అలాగే చేశారు 1962 లో మంత్రి అయారు.

సంజీవరెడ్డిగారు అలా చెప్పడానికి కారణం ఒకసారి గురుమూర్తిగారే చెప్పారు. 1959 లో నైతిక విలువపై తాను ముఖ్యమంత్రి పదవి వదలి కాంగ్రెస్ అధ్యక్షుడుగా పోతున్నారే. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన తరువాత తనను చూడడానికి వచ్చిన వ్యక్తి ఒక్క గురుమూర్తిగారేనట. అప్పటి

తరువాయి 6 వ పేజీలో

ఆంధ్ర రైతుడిపో
ప్రొప్రయిటరు:— కె. వి. నరసారెడ్డి,
పిట్టపాళెం — హాస్పిటల్ రోడ్డు,
గూడూరు
మా వద్ద నేషనల్ సీడ్సు కార్పొరేషనువారిచే సర్టిఫై చేయబడి నిర్ణయింపబడిన ధరలమేరకు అధిక దిగుబడినిచ్చు I R 8-68, జయ — పద్మ వరివిత్తనములు, C S H-1 జొన్న — స్వర్ణజొన్న H. B. 3 & 4 సజ్జ — పలురకముల కూరగాయల విత్తనములు దొరకును - మరియు సస్యరక్షణకు అనేక రకములైన మందులు, స్ప్రేయర్లు — స్ప్రేయరు విడిభాగములున్ను దొరకును.

మీ అభిమాన
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము
ట్రంకురోడ్డు (ఫోను : 990) నెల్లూరు.
మీ అభిరుచులకు, క్రొత్త డిజైనులకు
ఎల్లప్పుడు ఆహ్వానితులు.
నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతి పొందిన ఏకైకషాపు.
మీ సహృదయ సహకారములతో
అనుమతి పొందిన
మీ అభిమాన
తాండెపు బ్రదర్సు.

